నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, సోమవారం 23 డిసెంబర్ 2024 | MAHABUBNAGAR NARAYANPET

జొన్నల బొగుడ వద్ద చిరుత..!

- భయాం దోళనలో జాలర్లు, రైతులు

కోడేరు డిసెంబర్ 22 : కోడేరు మండలం ఖానా పుల్ శివారులోని జొన్నలబొ గడ రిజర్వాయర్ వద్ద శనివారం అర్ధరాత్రి చిరుత పులి కని పించింది. దీంతో జాలర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. శనివారం రాత్రి 12 గంట ల సమయంలో జొన్న బొగడ రిజర్వాయర్‌లో చేపల వేట కోసం జాలర్లు కొందరు బోటులో వెళ్లారు. మ రో పది మంది జాలర్లు రిజర్వాయర్ కట్టపై నెగడి (మంట) పెట్టు కొని ఉన్నారు. ఆ సమయంలో కట్టపై చిరుతపులి మెల్లగా నడుకుంటూ వచ్చిందని, దాని కండ్లు వెలుతురు అధికంగా ఉండడంతో మిరుమిట్లు గొలపడంతో జాలర్లు భయాం దో ళతో అక్కడి నుంచి పరిగెత్తు కొని వారు నివాస ముం టున్న ప్రాంతాలకు వచ్చి అక్కడ ఉన్న బొలెరో తీసు కొని వెళ్లి చూడగా చిరుత కని పించలేదు. గతంలో జొన్నల బొ గుడ రిజర్వాయర్ సమీపంలో ఉన్న పసుపుల గట్టు, గండ్ల గట్టు, ఎత్తంగట్టు తదితర ప్రాంతాల్లో చిరుత పులులు సం చరించి మూగ జీవాలపై దాడులు చేసి హత మార్చిన ఘట నలు ఉన్నాయి. అయితే ఆనాటి నుంచి నేటి వరకు ఎలాం టి చిరుత పులలు సంచారం లేకున్నది. తీరా శనివారం రాత్రి రిజర్వాయర్ కట్టపై చిరుతపులి సంచరిం చడంతో రైతులు తీవ్ర భయాందో ళకు గురవుతున్నారు. అటవీ శాఖ అధికారులు వెంటనే చిరుతను పట్టు కొని అడవిలో వదిలిపెట్టాలని ప్రజలు కోరు తున్నారు.

గద్వాల నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బాసుహన్మంతునాయుడు ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టాలని కవిత వారికి సూచించి నట్లు చెప్పారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు మోనేశ్, శేఖర్‌నా యుడు, తిరుమలేశ్ తదితరులు ఉన్నారు. – గద్వాల, డిసెంబర్ 22

డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

భావితరాల భవిష్యత్‌కు కృషి

- ఉత్సవాల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి
- అట్ట హాసంగా గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు
- మహా నీయులకు నివాళి

వనపర్తి టౌన్, డిసెంబర్ 22 : వ్యక్తిగత కీర్తి కోసం తాను పనిచేయలేదని భావితరాల భవి ష్య తు విద్యనం దించి అగ్రభాగాన నిలి పేందుకు కృషి చేశానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి స్పష్టం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు అట్ట హాసంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా కళాశాల 50వ వసంతోత్సవాలను నిర్వాహక కమిటీ నిర్వ హించింది. ముందుగా కళాశాలను స్థాపించి విద్యా బుద్ధులు అందిం చిన మహా నీయులు రాజారామేశ్వరరావు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే జయరా ము లు, డాక్టర్ బాల కిష్టయ్య, టైప్ కృష్ణయ్య కుటుంబ సభ్యులను శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గణిత శాస్త్రవేత్త శ్రీని వాస రామనుజన్ జయం తి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మా ల వేసి ఆయన సేవలను కొని యా డారు. ఈ కార్య క్ర మానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నా డ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘా డ్డి, మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరి ధ్, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి నాగార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ అక్షరం పుట్టి లిపిగా రూపం దాల్చి గ్రంథాలుగా అవతరించాయని అలాంటి ప్రపంచ గ్రంథా లను అధ్యాయనం చేసిన మహా నీయులు ప్రపంచంలో ముగ్గురే ముగ్గురు ఉన్నారని వారిలో కారల్ మార్క్స్ ఒకరు, ఇటలీ తత్వవేత్త మజీన్ మే, డాక్టర్ బీ.ఆర్ అంబే ద్కర్ ఒకరని గుర్తుచేశారు. ఈ కళాశాలలో తాను చదవక పో యిపా కళాశాలతో అత్యంత అనుబంధం ఉందన్నారు. నేను చదివిన రోజుల్లో మా మామయ్య మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాల కిష్టయ్య కళాశాలకు అభివృద్ధికి ప్రభుత్వప రంగా కృషి చేశారన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని విద్యలో అగ్ర భాగంలో నిలపడానికి చిన్నా డ్డి, చంద్రశే ఖర్ డ్డి, నేను పోటీపడి పనిచేశామన్నారు. పేద విద్యా ర్థులు వివిధ రంగాల్లో రాణిం చడానికి ఉన్నత విద్య అవ కాశాలు కల్పించడానికి నాటి నుంచి నేటి వరకు విశేషంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశలో ఉన్నత విద్య హబ్‌కు ఏర్పాటు చేస్తే రెండు తరాల అభి వృద్ధి జరుగుతుందని భావించి వనపర్తికి బీసీ డిగ్రీ గురు కుల కళాశాల మంజూరైతే మంత్రిగా ఉండి అగ్రికల్చర్ కళాశాలను తీసుకొచ్చి దేశంలోనే మొట్టమొదటి కళాశా లను ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. ఇంజినీరింగ్, మెడి కల్, నర్సింగ్, ఫిషరీష్, ఫిషరీస్ పీజీ కళాశాలలను ఏర్పాటు చేయడంతో పాటు వాటి మౌలిక సదుపా యాల కల్పన కోసం అప్పటి ప్రభుత్వంలో స్థలాలు కేటా యించి నిధులు మంజూరు చేశానని గుర్తుచేశారు. భవిష్యత్ తరా లకు బాటలు వేసేందుకు చిరస్థాయిగా ఈ ప్రాంత వైభ వాన్ని నిలి పేందుకు ప్రజాప్రతిని ధులందరూ కృషి చేయా లని అందుకు బాధ్యతగా వ్యవహరించాలని సూచిం చారు. ముందుగా కళాశాల గురు వులను , బోధనేతర సిబ్బంది, శాలువా, మెమెం టోలతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం 50వసంతాలు సావనీరును ఆవిష్క రించారు. అదేవి ధంగా నిర్వాహకులను శాలువా, పూల మాలతో సన్మానించారు. ఈ వసంత ఉత్సవాల్లో 2500 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో నిర్వ హించిన సాంస్కృతిక కార్య క్ర మాలు ఆక ట్టుకున్నాయి.

కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి

కళాశాలలో చదువుతున్న ప్రస్తుత విద్యార్థులు కళాశా లకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆదివారం డిగ్రీ కళాశాల ఉత్సవాలకు కలెక్టర్ ఎస్పీ, తెలంగాణ ఎలక్ట్రిసిటి నియంత్రణ కమిటీ చైర్మన్ జస్టిస్ దేవరా జల నాగార్జున, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డిలతో కలిసి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ 1974లో స్థాపించిన ప్రభుత్వ కళాశాలలో ఎంతోమంది విద్యాబుద్ధులు నేర్చు కొని ఉన్నత స్థాయిలో ఎదిగారని, అందులో జేసీ లక్ష్మీనా రాయణ, ఆర్జేడీ రాజేంద్రసింగ్ లాంటి వారు ఎంతో మం ది ఉన్నారని గుర్తుచేశారు. పూర్వ విద్యార్థులను కలుసుకో వడం ఎంతో ఆనందంగా ఉంటుందని కళాశాల అభివృ ద్ధికి విద్యావం తులు, మేధా వులు విరాళాలు ఇవ్వడం అభి నందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్, సభాధ్యక్షుడు శ్రీనివాసులు, మాజీ అద నపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, సమన్వయకర్త బాల స్వామి, వెంకటేశ్వరరావు , కిర ణ్ కు మార్, వాకిటి శ్రీధర్, ఆర్యభవన్ శ్రీను ఉన్నారు.

మర్రిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



మర్రి జనార్దన్‌రెడ్డి తండ్రి జంగిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

తిమ్మాజిపేట, డిసెంబర్ 22 : తండ్రి వియోగంతో విషాదంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిని ఖమ్మం జిల్లా పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆదివారం మర్రి ఇంటికి వచ్చి తండ్రి మరణానికి గల కారణాలు తెలుసుకున్నారు. అనంతరం జంగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా తాడూరు, తిమ్మాజిపేట మండలాలకు చెందిన పలువురు మాజీ ప్రజాప్రతిని ధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మర్రిని కలిసి పరామర్శించారు.

డబుల్‌బెడ్రూం ఇండ్లను అప్పగించాలి

- కల్వకుర్తిలో లబ్ధిదారుల ధర్నా

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 22 : పట్ట ణంలోని సర్వే నెంబర్ 99లో నిర్మించి ఉన్న డబుల్‌బెడ్రూం ఇండ్లను లబ్ధిదారులకు వెంటనే అప్పగిం చాలని డబుల్‌బెడ్రూం సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్ట ణం లోని డబుల్‌బెడ్రూం ఎదుట వారు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. డిసెం బర్ మొదటి వారంలో ఇండ్లను ఎంపిక చేసిన వారికి ఇస్తామని చెప్పి కలర్ల సాకుతో ఇండ్లు ఇవ్వకుండా కాల యాపన చేస్తోందని వారు ఆరో పించారు. పేదలు అద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సంబం ధిత అధికారులు ప్రజాప్ర తి ధులు స్పందించి వెంటనే లబ్ధిదా రులకు ఇండ్లను ఇవ్వాలని లేకపోతే కలర్లు లేకున్నా తాము ఇండ్లలోకి వెళ్తామని ఈ సందర్భంగా లబ్ధిదారులు హెచ్చరించారు.

కార్య క్రమంలో సంఘం సభ్యులు కృష్ణవేణి, నర్సింహ, పద్మ, శ్రీనివాసులు, వెంక టాచారి, బాలకృష్ణ, సుభాన్, సాయిబాబా, మంజుల, మైనొద్దీన్, సఫియా బేగం, పార్వ తమ్మ, శ్రీధర్, అంజద్, లలిత ఉన్నారు.



కల్వకుర్తిలో డబుల్ బెడ్రూం ఇండ్ల ఎదుట ధర్నా చేస్తున్న లబ్ధిదారులు

ఇంగ్లిష్ లెక్చరర్ లేని వీపనగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల

పరీక్షల షెడ్యూల్ సరే.. మరి బోధనేది..?

- ఆంగ్ల బోధనకు అడ్రస్ లేదు
- హిస్టరీ చేప్పేవారే కరువు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 14అ ధ్యాపక పోస్టుల ఖాళీలు
- ఐదు కళాశాలలకు ఇన్‌చార్జి ప్రిన్సిపాళ్లే దిక్కు
- పట్టించుకోని ఇంటర్మీడియట్ విద్యాధికారులు
- ఇబ్బందుల పాల వుతున్న పేద విద్యార్థులు

వనపర్తి, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ) : వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల పోస్టులు ఖాళీలు ఉండడంతో విద్యార్థు లకు బోధన కరువై నిర్లక్ష్యపు నీడన ప్రభుత్వ కళాశా లలు కొనసా గుతున్నాయి. ఇంటర్ పరీక్షల షెడ్యూల్ వచ్చినా కొన్ని కళాశాలలో ఆంగ్లం, హిస్టరి బోధిం చ డానికి అధ్యాపకులు కరువయ్యారు. జిల్లా మొత్తంలో 14 అధ్యాప పోస్టులు ఖాళీలుండగా, ఐదు కళాశాలకు ఇన్‌చార్జి ప్రిన్సిపాళ్లే దిక్కయ్యారు. దీంతో ప్రభుత్వ కళాశాలలో చదివే పేద విద్యార్థులు చదువుకు దూరమ వుతున్నారు.

పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్, సెకండియర్ కలిపి మొత్తం 100మంది విద్యార్థులు ఉండగా వీరంతా నాలుగు గ్రూపుల వారీగా విద్యను కొనసాగిస్తున్నారు. అయితే ఈ కళాశాలలో ముందు నుంచి హిస్టరీ అధ్యాపకులు లేరు. దీంతో హెచ్‌ఈ సీలో చేరేందుకు వచ్చిన చాలామంది విద్యార్థులను విధిలేక సీఈసీకి మళ్లిస్తున్నారు. అయితే హెచ్‌ఈ సీలో కొందరు సెకండియర్ విద్యార్థులున్నారు. వీరికి సంబంధిత సబ్జక్టులో బోధనలు లేక దిక్కులు చూస్తున్నారు.

వీపనగండ్ల మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 70మంది, సెకండియర్ 70మంది విద్యార్థులు ఉన్నారు. ఈ కళాశాలలో ఇప్పటి వరకు ఇంగ్లిష్ పుస్తకం తెరుచు కోలేదు. ఆంగ్లం బోధించే అధ్యాపకుడు లేకపోవ డంతో విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారు.

పరీక్షల షెడ్యూల్ వచ్చినా..

ప్రభుత్వం ఇంటర్ పరీక్షల షెడ్యూ ల్ ఇటీవలే విడుదల చేసింది. మార్చి 5 నుంచి 25వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించేలా టీఎ స్‌బీఐఈ (తెలంగాణ స్టేట్ బోర్డు ఆఫ్ ఇంటర్‌మీడియట్ ఎడ్యూ కేషన్) ప్రకటించింది. జూలై 1వతేదీ నుంచి ప్రభుత్వ కళా శాలలు ప్రారంభమ య్యాయి. ఏడు నెలలుగా విద్యా భ్యాసం కొనసా గుతున్నది. జిల్లాలో మొత్తం 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా, వీటిలో ఫస్ట్, సెకండియర్‌కు సంబంధించి 13,237 మంది విద్యార్థులు విద్యాభ్యాస్యం కొనసా గిస్తున్నారు. అయితే ఇంటర్ పరీక్షల షెడ్యూల్ జారీ అయినా నేటికి జిల్లాలో కొన్ని కళాశాలల్లో ముఖ్య మైన పుస్త కాలే తెరు చకోలేదు. ఒక్కొక్క చోట ఒక సబ్జెక్టుకు సమస్య ఉన్నది. ఒక వైపు పరీక్షల తేదీ దగ్గరప డు తున్నా..మరోపక్క ఇలా పుస్తకాలు కూడా తెరు చు కోని దీన పరి స్థితి ప్రభుత్వ కళాశాలల్లో కొనసా గతు న్నది. ఉత్తీర్ణతలో ప్రైవేట్ కళాశాలతో పోటీపడి ఫలి తాలను సాధించాలని చెప్పే అధికారులు ఇప్పటి వరకు పుస్తకాలే తెరవని పరి స్థితులను ఎందుకు గుర్తించడం లేదో అర్థంకాని పరిస్థితి. ఇంగ్లిష్ లాంటి సబ్జెక్టులో ఇప్పటివరకు పుస్తకాలే తెరవని పరి స్థితి నెల కొరిందంటే జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికా రుల పనితీరుకు అద్దం పడుతున్నది.

జిల్లాలో 14 పోస్టులు ఖాళీ

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వివిధ సబ్జెక్టు లకు సంబం ధించి 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే 60కి పైగా వివిధ పోస్టులు ఖాళీగా ఉంటే, రెండు నెలల కిందట గెస్ట్ లెక్చరర్లను తీసుకున్నారు. అయినా ఇంకా కొన్ని చోట్ల రెగ్యులర్, అతిథి అధ్యా పకులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులను ఎదు ర్కొం టున్నారు. కనీసం గెస్ట్ లెక్చరర్స్ లెక్చరర్ల ద్వారా అయినా బోధన చేస్తే సమస్య ఉండేది కాదు. వనపర్తి, వీపనగండ్ల కళాశాలల్లో 2 ఇంగ్లిష్, హిందీలో 2, వనపర్తి బాలుర, బాలికల కళాశాలలు, హిస్టరీ 2 పోస్టులు, భిల్లా ఘణపురం, పెబ్బేరులో కెమిస్ట్రీ 3 పోస్టులు, వనపర్తి బాలుర, బాలికల కళా శాలలు బాటనీ 1, పిజిక్స్ 1, వనపర్తి కళాశాల, ఎంపీహె చ్‌డబ్ల్యూ 1 వనపర్తి, పీఎ స్‌టీటీ 1 వనపర్తి మాథ్స్ 1 శ్రీరంగా పురం కళాశాలలో ఖాళీలున్నా యి. ఈ సబ్జెక్టుల వారీగా ఆయా కళాశాలల్లో ఇప్పటి వరకు పుస్తకమే తెరవ లేదు. అయితే వనపర్తి బాలి కల కళాశాలలో కెమిస్ట్రీ సబ్జెక్టును పక్క కళాశాల లెక్చ రర్ల ద్వారా బోదన చేయిస్తున్నట్లు సమా చారం. ఒక్క సబ్జెక్టులో విద్యార్థి బోధనలు లేక దెబ్బతిన్నా ఇంటర్ ఫలితాలన్నీ తారు మార వుతాయి.

ప్రిన్సిపాళ్లు కరువే

జిల్లాలోని 12 కళాశాలలకుగానూ ఐదు కళాశాల లకు ఇన్‌చార్జి ప్రిన్సిపాళ్లే కొనసాగుతున్నారు. వీరిలో ఒక్కొక్కరికి రెండు కళాశాలలను అప్పగిం చడంతో పర్యవేక్షణ కర వుతున్నది. ఇన్‌చార్జిలుగా బాధ్యతలు తీసుకున్నారే తప్పా ఆయా కళాశాలలకు వెళ్లడం మాత్రం అంతంతే. నెలకు ఒక సారి వెళ్లడమే గగనం. జిల్లాలో పాన్‌గల్, శ్రీరంగా పురం, వీపనగండ్ల, పెద్ద మందడి, ఆత్మకూరు కళాశాలలకు రెగ్యులర్ ప్రిన్సి పాళ్లు లేకపోవడంతో ఇన్‌చార్జిలతో కొన సాగిస్తు న్నారు. ఇదిలా ఉంటే ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులు, ఇప్పటికీ తెరు చకోని పుస్తకాల సమస్య లపై వివరాలను తెలుసుకు నేందుకు ప్రయత్నం చేయగా జిల్లా ఇంటర్‌బోర్డు అధికారి హైదరాబా ద్‌లో బోర్డు మీటిం గ్‌కు వెళ్లారని జిల్లా కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమేశ్ బాబు 'నమస్తే తెలంగా ణ'కు చెప్పారు.

కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామర్స్ బోధిస్తున్న అధ్యాపకురాలు

సొంతంగా చదువుకుంటున్నాం..

మాకు హిస్టరీ లెక్చరర్ లేరు. ముందు నుంచి ఇదే పరి స్థితి. మేమే సొంతంగా చదు వుకుం టున్నాం. ఎవరైన వి ద్యార్థులు హెచ్‌ఈసీలో చేరేం దుకు వచ్చినా ఇతర గ్రూపులో చేరు తున్నారు. ఎవరూ పట్టిం చుకోవడం లేదు. ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాలు మాత్రం రావాలం టారు కానీ, వాస్తవ పరిస్థితులను చూడటం లేదు. చదువు చెప్పే వారే లేకుంటే పరీక్షలో ఏమీ రాస్తాం. **– జయరాం, ఇంటర్ సెకండియర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెబ్బేరు**

ఇంగ్లిష్ పుస్తకం తెరవలేదు

మాకు ఇంత వరకు ఇంగ్లిష్ బోధన ప్రారంభం కాలేదు. కనీసం దగ్గరలో ఉన్న కళాశా ల లెక్చరర్ల ద్వారానైనా చెప్పి స్తారనుకున్నాం. ఏడు నెలల వుతున్నా ఇంగ్లిష్ వైపు చూడ టం లేదు. మొదలు పెట్టేలోపు పరీక్షలు అయ్యే లానే ఉన్నాయి. ఇలా ఉంటే పరీక్షలు ఎలా రాస్తాం. **–శిలీష, ఇంటర్ సెకండియర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వీపనగండ్ల**

ఎదురు చూస్తున్నాం..

ఇంగ్లిష్ లెక్చరర్ కోసం ఎదురు చూస్తున్నాం. పరీక్షల షెడ్యూల్ కూడా ప్రకటిం చా రు. కనీసం రెండునెలల సమ యం కూడా లేదు. ప్రభుత్వ కళాశాలపై నిర్లక్ష్యం ఉందనడా నికి ఇదే ఉదా హరణ. పరీక్షల ముందు వచ్చి హడా వుడి చేసినా పెద్దగా ఫలితం ఉండదు. బోధనలు లేకుండా చదువును ఎలా నెట్టుకు వస్తామో అధికారులు ఆలోచించాలి. **– ఎస్ వెంకటేశ్, ఫస్టియర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వీపనగండ్ల**

పార్టీ దొంగల అరెస్ట్, రిమాండ్

- రూ.7ల క్షు విలువచేసే వస్తు వులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఐజీ సత్యనారాయణ

పోలీసుల అదుపులో నిందితులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 22 : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పార్టీ గ్యాంగ్‌కు చెందిన నిందితులు నలు గు ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా ఇద్దరు పరారీలో ఉన్నట్లు జోగు ళాంబ గద్వాల ఐజీ సత్యనారాయణ తెలిపారు. ఆదివారం వన పర్తి ఎస్పీ కార్యాలయంలో కేసుకు సంబం ధించిన వివరాలను ఐజీ వివరిం చారు. ఈ నెల 18న పెబ్బేర్ పట్టణ శివారులోని జాతీయ రహదారిపై ఆపిన తిరుపతి ప్రయాణికుల వాహనంపై పార్టీ గ్యాంగ్ దొంగలు దాడి చేసి గాయపర్చి బంగారు ఆభర ణా లను లాక్కెళ్లారని చెప్పారు. గద్వాల నుంచి పెబ్బేర్ వరకు ఉన్న సీసీ పుటేజీలను పరి శీంచినా ఎలాంటి క్లూ దొరకలేదన్నారు. వేలి ముద్రలను తీసు కొని పరి శీస్తే అసలు దోపిడీ దొంగల ఆచూకీ తెలిసిందన్నారు. ఇక్కడి పోలీసులు మహారాష్ట్ర పోలీసుల సహకా రంతో అక్కడికి వెళ్లి వారిని పట్టు కొని విచారించగా నేరం ఒప్పు కున్నారన్నారు. ఆరుగురు నేరస్తులు కలిసి ముందే వేసుకున్న పథకం ప్రకారం బద్రి గజానన్ పింపాలే, సయ్యద్ ఫిరోజ్ మెహ తాబ్ ఇద్దరు చెరుకు ట్రాక్టర్లు తీసుకొచ్చి హైవే 44పై పెబ్బేరు శివా రులోని ట్రక్‌వేపై పార్కు చేయగా మిగిలిన నలుగురు రెండు బైకు లపై వచ్చి పక్కనే ఉన్న పొలాల్లో నక్కి ముందు రెండు కార్డు పార్కింగ్ స్థలంలోకి రాగా అందులో మగవారు ఉండి వారు నిద్రిం చ పోవడంతో దోపిడీకి అవకాశం లేదని, ఆ తర్వాత వచ్చిన కార్లలో మగవారితోపాటు ఆడవారు ఉండి అందరూ కార్లలో పడుకోవడంతో మొదట కారుపై ఉన్న లగేజీ బ్యాగులను తీసుకెళ్లి పరిశీలిం చా అందులో ప్రసాదం దుస్తులే కని పిం చాయని తిరిగి వారు కారు వద్దకు వచ్చి అంతా ఒకేసారి కారుపై అన్ని వైపుల నుంచి కట్టెలు, రాళ్లతో దాడి చేసి కారు అద్దాలను పగుల గొట్టి భయభ్రాంతులకు గురిచేసి ఆడవారి మెడలో ఉన్న బంగారు గొలుసులను లాక్కెళ్లారన్నారు. డ్రైవర్ మెడలో ఉన్న గొలుసును, కారు తాళాన్ని లాక్కోని పారి పోతుండగా అతను తాళాల కోసం వెంట పడగా అతడిని తీవ్రంగా గాయపర్చారన్నారు. ఈ నెల 13న జగిత్యాల జిల్లాకు చెందని రజిని కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి, అరుణా చల్‌ప్రదేశ్ తీర్థ యాత్రలకు వెళ్లి తిరిగి వస్తూ పెబ్బేర్ శివారులోని హైవే 44పై ట్రక్ లేబైపై కారును నిలుపుకొని నిద్రిస్తుండగా పార్టీ గ్యాంగ్ దొంగలు ఒక్కసారిగా కారుపై దాడి చేసి భయభ్రాం తులకు గురిచేసి గాయపరిచి బంగారు ఆభరణా లను ఎత్తు కెళ్లారని రజిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్పీ రావుల గిరి ధ్ పర్య వేక్షణలో డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వేలి ముద్రల సాయంతో శనివారం దొంగలను పట్టు కొని విచారిం చా నేరం ఒప్పుకున్నారని చెప్పా రు. నింది తులు శ్రీరాం శివాజీ షిండే, సచిన్ సంతో ష్‌షిండే, ట్రాక్ట ర్ డ్రైవర్లు బద్రీ గజనాన్ పింపాలే, సయ్యద్ ఫిరోజ్ మెహతాబ్లాలు ఉన్నారన్నారు. సంతోష్ పాండ్‌గం ళ్‌కాలే, సంజయ్ పవార్ పరా రీలో ఉన్నారని, నిందితుల నుంచి రూ.7ల క్షు విలువగల 20 గ్రాముల బంగారు పుస్తెల తాడు, 15 గ్రాముల గొలుసు, 10 గ్రాముల నల్లపూసల దండా, మూడు సెల్‌ఫోన్లు, రెండు మోటర్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మిగతా ఇద్దరిని కూడా పట్టుకోవ డానికి యత్నిస్తున్నామని వివరించారు. అయితే కేసు పర్యవేక్షణలో చొరవ చూపిన ఎస్సైలు, కానిస్టే బుల్స్‌కు ఐజీ రివా ర్డులు అంద జేశారు.

శ్రీధర్‌రెడ్డి హత్య కేసులో 95 శాతం విచారణ పూర్తి..

చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో శ్రీధర్‌రెడ్డి హత్య 95శాతం పూర్తయ్యిందని ఐజీ సత్యనారాయణ చెప్పారు. డీజీపీ, ముఖ్య మంత్రి ఆదేశాను సారం కేసుప్ర త్యేకంగా తీసు కొని ఎస్పీ ఆధ్వ ర్యంలో 95 శాతం పూర్తి చేశామన్నారు. ఇప్పటి వరకు 52మం దిని విచారణ చేశామని, గుజరాత్‌లో ఉన్న జాతీయ ఫోరెన్సిక్ ల్యాబ్ లైవ్ డిటెక్టీవ్ ఆధారంగా శాస్త్రీయ పద్ధతిలో కేసును ఛేదిస్తు న్నామని ఆయన చెప్పారు. ఒక నిర్దోషికి శిక్ష పడకూడదనే ఉద్దే శంతో చాలా సున్నితంగా, విస్తృతంగా కేసును విచారిస్తున్నామని వెల్లడించారు. సమా శేంలో ఎస్పీ రావుల గిరిదర్, డీఎస్పీ వెంక టేశ్వర్లు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మక్తల్ కేజీబీవీ ఎదుట నిరసన తెలుపుతున్న విద్యార్థినుల తల్లిదండ్రులు

మెరుగైన విద్యనందించాలి

- కేజీబీవీ ఎదుట విద్యార్థినుల తల్లిదండ్రుల ఆందో ళన

మక్తల్, డిసెంబర్ 22 : కేజీబీవీలో చదు వుతున్న విద్యార్థినులకు మెరు గైన విద్యనందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు భాస్కర్, విద్యార్థినుల తల్లిదండ్రులు కేజీబీవీ ఎదుట ఆందో ళన ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పది రోజులుగా కేజీబీవీలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యా యులు ఉద్యోగ భద్రత కల్పిం చాలని కోరుతూ సమ్మెలో పాల్గొనడంతో విద్యార్థినులకు తరగతులు జరగక తీవ్రంగా నష్ట పోతున్నారని పేర్కొన్నారు. త్వరలోనే పదో తరగతి, ఇంటర్ పరీక్షలు సమీ పిస్తున్న నేప థ్యంలో విద్యార్థులు నష్ట పోకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వ శిక్షా అభియాన్ కింద విధులు నిర్వర్తిస్తున్న కస్తూర్బా గాంధీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ రెగ్యులర్ చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం కేజీబీవీలో విద్యార్థులను కలుసుకు నేందుకు తల్లిదండ్రులు పాఠశాలకు వస్తే వారిని పిల్లలతో మాట్లాడిం చకుండా విద్యార్థినులను బయటికి వదలకపోవడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పాఠశాల ఎదుట ఆందోళనకు దిగాల్సిన పరి స్థితి దాపురించిందన్నారు. ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు క్లాసులు నష్టపోకుండా అధ్యాపకులను నియమించాలని ఎంఈవో అని తు ఫోన్ చేయగా సోమవారం నుంచి ఉపా ధ్యా యులను నియ మించి విద్యార్థులకు తరగతులు నిర్వహించేలా కృషి చేస్తా నని హామీ ఇవ్వడంతో నిరసన విరమించినట్లు భాస్కర్ తెలిపారు. కార్యక్ర మంలో పీడీఎస్‌యూ నాయ కులు అజయ్, రాకేశ్, గణేశ్ ,చెన్నయ్య , త్రిమూ ర్తితోపాటు విద్యార్థినుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

మహ్మదా బాద్, డిసెంబర్ 22 : చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని ధర్మాపూర్‌లో చోటుచేసుకున్నది. గ్రామస